క్లుప్తంగా

'ఆధార్' సరిదిద్దుకోండి



తాడిమర్రి సచివాలయంలో ఆధార్ నమోదు చేస్తున్న దృశ్యం

తాడిమర్రి: ఆధార్‌లో వివరాలు తప్పుగా ఉన్న వారు సరిదిద్దుకోవాలని ఎంపీడీఓ వెంకటరం గారావు సూచించారు. తాడిమర్రి-1 సచివాల యంలో ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో అపార్ (విద్యార్థుల సమగ్ర వివరాల నమోదు) కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాల్లో కొందరి విద్యార్థుల వివరాలు తప్పులు ఉన్నట్లు గుర్తించామ న్నారు. వారందరినీ ఆధార్ కేంద్రాలకు వెళ్లి వివరాలను సరిదిద్దుకుని రమ్మన్నట్లు తెలి పారు. దీంతో విద్యార్థులు ఆధార్ అప్డేట్ కోసం అవస్థలు పడకూడదనే ఉద్దేశంతో తహ సీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న గ్రామ సచివాలయంలోఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి నట్లు చెప్పారు. ఈ నెల 28 వరకు ఆధార్ కేం ద్రం కొనసాగుతుందని తెలిపారు.

మహిళలకు రక్షణ కరువు



మాట్లాడుతున్న శ్రామిక మహిళ జిల్లా కమిటీ కన్వీనర్ దిల్షాద్

కదిరి టౌన్: మహిళలకు రక్షణ కరువైందని శ్రామిక మహిళ జిల్లా కమిటీ కన్వీనర్ దిల్షాద్ ఆందోళన వ్యక్తం చేశారు. అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) జనరల్ బాడీ సమావేశం శాంతిబాయి అధ్యక్షతన కదిరిలోని ఎన్జీఓ హోంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దిల్షాద్ మాట్లాడుతూ చట్టాలు సక్ర మంగా అమలు కాకపోవడంతో మహిళలపై లైం గిక వేధింపులు, దాడులు, అణచివేత వంటివి కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రత్యేక రక్షణ చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉంద న్నారు. అనంతరం ఐద్వా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలుగా లక్ష్మీదేవి, ఉపాధ్యక్షురాలుగా గౌతమి, ప్రధానకా ర్యదర్శిగా నాగమణి, సహాయ కార్యదర్శిగా శాం తిబాయి, కోశాధికారిగా చంద్రమ్మతో పాటు ఆరుగురు సభ్యులు ఎన్నికయ్యారు.

అనారోగ్యంతో సర్వేయర్ మృతి



ఆనందనాయక్ (ఫైల్)

గాండ్లపెంట: మండల సర్వేయర్ ఆనందనా యక్(61) అనారోగ్యం తో బుధవారం మృతి చెందాడు. ఆయన మృ తదేహాన్ని తహసీల్దార్ బాబురావు, కార్యాలయ సిబ్బంది, గ్రామ సచి వాలయ సర్వేయర్లు సందర్శించి నివాళులర్పిం చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారాలకు ప్రభుత్వం తరఫున రూ.25 వేల చెక్కును కుటుంబ సభ్యులకు తహసీల్దార్ అందించారు.

ఉల్లాసంగా ఉరుసే షరీఫ్ ఉత్సవాలు



ప్రత్యేక అలంకరణలో దర్గా

ధర్మవరం అర్బన్: పట్టణంలోని చెరువు కట్ట వద్ద 98వ ఉరుసే షరీఫ్ ఉత్సవాలు ఉల్లాసంగా జరుగుతున్నాయి. బుధవారం దీపారాధన, ఫతేహాఖాని, జియారత్ కార్యక్రమం నిర్వహిం చారు. దర్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సమీపంలో ఏర్పాటు చేసిన దుకా ణాల్లో గాజులు, కమ్మలు, బొమ్మలు, బ్యాగుల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. రాత్రి ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించారు.

బాధితులకు పరామర్శ



హరిని పరామర్శిస్తున్న నాయకులు

పుట్టపర్తి: కొత్తచెరువు మండలం కొడపగానిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు మారుతి, హరి, వినోద్‌కుమార్‌రెడ్డి, నరేంద్రరెడ్డిలపై రెండు రోజుల క్రితం టీడీపీ కార్యకర్తలు దాడి చేశారు. తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న హరిని వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి, జోనల్ యూత్ ఇన్ చార్జ్ చక్రధర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఆర్థికసాయం అందించి, ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపీ టీసీ శ్రీనివాసులు, సొసైటీ మాజీ అధ్యక్షుడు రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక ధామం.. దేదీప్యమానం

ప్రశాంతి నిలయం: భగవాన్ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలు పుట్టపర్తిలో వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల సందర్భంగా ప్రశాంతి నిలయాన్ని విద్యుత్ కాంతులతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. మిరుమిట్లు గొలుపుతూ విద్యుల్లతలు వెదజల్లే కాంతులలో భక్తుల మదిని పరవశింపజేస్తోంది. సత్య సాయి నివసించిన యజుర్ మందిరం, సర్వధర్మ స్థూపం, వినాయక ఆలయం, ఉత్తర ద్వారంతోపాటు ప్రశాంతి నిలయంలోని ప్రతి భవనమూ విద్యుత్ కాంతులతో ధగధగమెరుస్తున్నాయి.



సత్యసాయి నివసించిన యజుర్ మందిరం



వెలిగిపోతున్న నటరాజస్వామి



ఓం నమూనా



ప్రశాంతి నిలయం



ప్రశాంతి నిలయం తూర్పు గేట్‌వద్ద వినాయక ఆలయం



విద్యుత్ దీపాల కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న ప్రశాంతి నిలయం తూర్పు భాగంలోని కొబ్బరి చెట్లు

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

పుట్టపర్తి టౌన్: జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాల్లో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ముగిశాయి. విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీలపై అవగాహన, స్వీయపఠనంపై అవగాహన కల్పించారు.

గాండ్లపెంట: మండల కేంద్రంలో శాఖా గ్రంథాల అధికారి ఫరియాబాను ఆధ్వర్యంలో ఈ నెల 14 నుం చి నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాయల వారో త్సవాలు బుధవారం ముగిశాయి. ఎంఈఓ కృష్ణా నాయక్ ఆధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో వివిధ ఆటలు, క్విజ్, రంగవల్లి, వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులందించారు.

కనగానపల్లి: గ్రంథాలయ వారోత్సవాల్లో చివరి రోజు స్థానిక గ్రంథాలయ కార్యాలయంలో ప్రజాప్రతి నిధులు, విద్యాశాఖ అధికారులతో కలసి గ్రంథాల యాధికారి గోవిందు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీదేవి, ఎం పీటీసీ భాస్కర్, సర్పంచ్ అంకె రామకృష్ణ, రిటైర్డ్ గ్రం థాలయాధికారి క్రిష్టయ్య పాల్గొన్నారు.



గాండ్లపెంటలో బహుమతులు అందజేస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి: మేడాపురం, చెన్నేకొత్తపల్లి గ్రంథాల యాల్లో గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ముగి శాయి. విజేతలకు హెచ్ఎంల చేతుల మీదుగా బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఓబు శమ్మ, గ్రంథాలయ అధికారులు జయరాం, చెన్నకే శవులు పాల్గొన్నారు.

రామగిరి: సెల్‌ఫోన్, వాట్సాప్, ఫేస్‌బుక్, వీడియో గేమ్‌లతో సమయాన్ని వృథా చేసుకోవద్దు. పుస్తక పఠ నంతో జ్ఞానం పెంచుకోవాలని గ్రంథాలయ అధికారి వెంకటేష్ సూచించారు. బుధవారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు.

తనకల్లు: గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సంద ర్భంగా బుధవారం తనకల్లు శాఖా గ్రంథాలయంలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు రిటైర్డ్ లైబ్రే రియన్ ఇమాంసాబ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి మస్తాన్‌వలి, ఉపాధ్యాయులు సాదక్ అలీ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు

ఎన్పీకుంట: గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు అని గ్రంథాలయ అధికారి శాంతమ్మ పేర్కొన్నారు. చి బుధవారం ఎన్పీకుంటలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు.

బత్తలపల్లి: బత్తలపల్లిలోని గ్రంథాలయంలో గ్రంథా లయ వారోత్సవాలు బుధవారం ముగిశాయి. గ్రంథా లయ శాఖ అధికారి రాజేశ్వరి, విద్యాధరి హైస్కూల్ హెచ్ఎం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని సాధించాలి

ఎన్పీకుంట: ఉపాధి హామీ సిబ్బంది లక్ష్యాలను సాధించాలని ఏపీఓ చంద్రశేఖర్ సూచించారు. ఉపాధి హామీ కార్యాలయంలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఏపీఓ మాట్లాడుతూ మండలంలోని 14 పంచా యతీలకు కేటాయించిన పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. వేతనదారులకు పని కల్పించి, వంద రోజులు పూర్తయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జేఈ రమేష్, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వీఆర్వోపై మహిళా రైతు ఆగ్రహం

ధర్మవరం రూరల్: పోతుకుంట వీఆర్వో గిరి ధర్‌పై మహిళా రైతు శ్రీలలిత ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న వీఆర్వోను కలిసి తమ భూమి పత్రాలు ఇవ్వాలని కోరారు. అయితే ఆయన పత్రాలు ఇవ్వడానికి డబ్బు అడుగుతున్నాడని ఆరోపించారు. వీఆర్వోపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆర్డీఓకు ఫిర్యాదు చేస్తానని మహిళా రైతు వెళ్లిపోయారు.

కందిలో జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడి

చెన్నేకొత్తపల్లి: కంది సాగులో జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏరువాక కో-ఆర్డినేటర్ రామసుబ్బయ్య, మండల వ్యవసా యాధికారి ఉదయ్‌కుమార్ రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని పెద్దమొగలాయపల్లి వద్ద 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏరువాక కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం కంది పూత దశలో ఉం దన్నారు. ఇప్పుడు జాగ్రత్తలు పాటిస్తే ఆశించిన దిగుబడి వస్తుందన్నారు. కంది మొగ్గ దశలో ఉన్న ప్పుడు 5 మిల్లీలీటర్ల వేపనూనె లీటరు నీటితో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అలాగే క్లోరోఫైరీ ఫాస్ మందును 2.5 ఎంఎల్ లీటరు నీటితో కలిపి పిచికారీ చేయాలన్నారు. కాయ దశలో ఉన్నప్పుడు క్వినల్‌ఫాస్ మందును రెండు ఎంఎల్ లీటరు నీటితో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. పూత, కాయ దశలో ఉన్నప్పుడు నీటి తడులు పెడితే 50 శాతం దిగుబడి పెరుగుతుందన్నారు. పురుగు ఉధృతి ఎక్కు వగా ఉన్నప్పుడు స్పైనసాడ్ మందును 0.3 ఎంఎల్ లీటరు నీటితో కలిపి పిచికారీ చేయాలన్నారు.



తెగుళ్లపై అవగాహన కల్పిస్తున్న ఏరువాక కో-ఆర్డినేటర్ రామసుబ్బయ్య

వైభవంగా విగ్రహాల ప్రతిష్ట



మహాస్నపనాన్ని జరిపిస్తున్న అర్చకులు

అమడగూరు: మండల కేంద్రం అమడగూరులోని షిరిడీ సాయిబాబా ఆలయంలో బుధవారం గురు దత్తాత్రేయ సమేత మహాగణపతి, ఆదిత్యాది నవగ్ర హాల విగ్రహాల ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. మూడు రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి చివరిరోజు బుధవారం ప్రాణప్రతిష్ట చేశారు. అర్చకులు శేఖర్ శర్మ, సుధీర్ శర్మ, అనిల్ శర్మ, సతీష్ శర్మ, ప్రసాద్‌స్వామి ఆధ్వ ర్యంలో అఖండ దీపారాధన, పూజలు నిర్వహిం చారు. భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అలయ ధర్మకర్త వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ముదిగుబ్బ ఎంఈఓ-1గా వేమనారాయణ



వేమనారాయణ

ముదిగుబ్బ: ముదిగుబ్బ ఎం ఈఓ-1గా వేమనారాయణ బుధవారం బాధ్యతలు చేప ట్టారు. ఈ సందర్భంగా ఉపా ధ్యాయులు ఆయనకు ఘనం గా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంఈఓ- 2 రమణప్ప, ఉపాధ్యాయులు ఫక్రుద్దీన్, ఈశ్వరయ్య, భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణ, సైఫుల్లా, నారాయణ స్వామి, షబ్బీర్, శోభ, అరుణ, నాగలక్ష్మి, నారాయణ, గౌడ్, మదన్, నరేష్, రాయుడు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించిన విద్యార్థులు

కదిరి అర్బన్: వైఎస్సార్ జిల్లా గండి క్షేత్రంలో ఈ నెల 14 నుంచి 18 వరకు జరిగిన రాయల సీమస్థాయి గురుకుల పాఠశాలల విద్యార్థుల అథ్లెటిక్స్ పోటీల్లో కదిరి మండలం కాళసము ద్రంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాల విద్యా ర్థులు నవీన్, ప్రవీణ్‌నాయక్, చంద్ర సిద్ధార్థ, మహేష్, వేణుబాబు, కార్తీక్, సందీప్, గణేష్ 100, 200, 400, 800 మీటర్లు, లాంగ్‌జంప్, హైజంప్ పోటీల్లో పతకాలు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, పీడీ జనార్దన్‌రెడ్డి అభినందించారు.

రీ సర్వేతో రైతులకు న్యాయం

ధర్మవరం రూరల్: రీ సర్వే ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని ఆర్డీఓ మహేష్ తెలి పారు. తుమ్మలలో బుధవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రామసభను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు వురు రైతులు సమస్యలపై అర్జీలు అందజేశారు. రీ సర్వేలో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుం దన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ బాబు, వీఆర్ఓ ప్రసాద్, సర్వేయర్ వాణి, సచివా లయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

ఆహారంలో కల్తీ జరిగితే చర్యలు

పుట్టపర్తి టౌన్: రెస్టారెంట్లు, హోటళ్లు ఫాస్ట్ ఫుడ్ సెం టర్లలో ప్రజలు తినే ఆహారంలో కల్తీ జరిగితే చర్యలు తప్పవని జిల్లా ఆహార భద్రతా అధికారి రామచంద్రన్ హెచ్చరించారు. సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో పుట్ట పర్తిలో ఉన్న రెస్టారెంట్లు, హోటళ్లు ఫాస్ట్‌ఫుడ్ సెం టర్లు, కిరాణా షాపులు తనిఖీ చేసి, ఆహారంలో ఉప యోగించే పదార్థాలను పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ సత్యసాయి బాబా 99వ జయం త్యుత్సవాలు ఈ నెల 24వరకు జరుగుతాయ న్నారు. దేశ విదేశాల నుంచి భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొంటున్నారన్నారు. వారు తినే ఆహార పానీయాలలో కల్తీ జరగకుండా చూడాలన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటాలు ఆడకూడదన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఆహార భద్రతా అధికారి రామచంద్రన్

సంక్షిప్త వార్తలు

సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

బత్తలపల్లి: సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ స్వర్ణలత పేర్కొన్నారు. బుధవారం బత్తలపల్లిలో గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలపై అర్జీల రూపంలో అందజేయాల న్నారు. వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. .

భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవం

తాడిమర్రి: ఏకపాదంపల్లిలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో బుధవారం మహిళలు భక్తిశ్రద్ధ లతో కార్తీక దీపోత్సవం నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో స్వామి ఉత్సవ విగ్ర హాన్ని గ్రామంలో ఊరేగించారు. భక్తులు కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

బిందు సేద్య పరికరాల పంపిణీ

కనగానపల్లి: రాయితీ ధరతో ప్రభుత్వం అందించే బిందు సేద్య పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రుంగ్టా కంపెనీ ప్రతినిధులు మాధవ రాజు, రాజ్‌కుమార్ తెలిపారు. మండలంలోని తగ రకుంట గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధి కారులతో కలసి రైతులకు 90 శాతం సబ్సిడీపై బిం దు సేద్య పరికరాలను పంపిణీ చేశారు.

అంగన్‌వాడీ భవనాల పరిశీలన

తాడిమర్రి: మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలోని ఒకటో అంగన్‌వాడీ కేంద్రం, బీసీ కాలనీ ప్రాథమిక పా ఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మా ణాలను డీఆర్వో మల్లికార్జున, డీఈ శాంతన్న పరిశీలిం చారు. మరుగుదొడ్లను నాణ్యతగా నిర్మించాలని ఆర్‌డ బ్ల్యూఎస్ జేఈ పామిడ ఫర్వీన్‌ను ఆదేశించారు.

అందుబాటులో చీనీ మొక్కలు

ధర్మవరం రూరల్: చిగిచెర్ల ప్రభుత్వ నర్సరీలో రంగా పూర్ చీనీ మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఉద్యాన శాఖ అధికారి అమరేశ్వరి బుధవారం తెలిపారు. చీనీ మొక్కలు కావాల్సిన రైతులు 73823 86882 నంబరులో సంప్రదించాలని సూచించారు.

నాటుసారా ఊట ధ్వంసం

పుట్టపర్తి టౌన్: నల్లమాడ మండలం కొత్తపల్లి తం డాలో నాటుసారా తయారీ స్థావరంపై ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు. 300 బెల్లం ఊట, 3 లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు. దాడుల్లో ఎస్ఐ ఉమామనోహర్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా బ్యాళ్ల అంజి

పుట్టపర్తి టౌన్: సీపీఎం పుట్టపర్తి మండల కార్యద ర్శిగా బ్యాళ్ల అంజిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల సమావేశం నిర్వహించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్, జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీనా రాయణ హాజరై కమిటీని ఎన్నుకున్నారు. నూతన మండల కార్యదర్శి అంజి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

ముదిగుబ్బ: ఉప్పలపాడు గ్రామంలో బుధవారం అభ యాంజనేయ గణపతి, షిరిడీ సాయినాథ, నవగ్ర హాలు, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని వేద పండితులు రఘునాథశాస్త్రి ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి గ్రామో త్సవం జరిగింది. సర్పంచ్ లక్ష్మీనారాయణమ్మ, గ్రామ పెద్దలు నీలకంఠారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి



విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఆర్డీఓ మహేష్

ధర్మవరం అర్బన్: విద్యార్థులకు నాణ్యమైన భో జనం పెట్టాలని ఆర్డీఓ మహేష్ ఆదేశించారు. పట్టణంలోని శివానగర్ మున్సిపల్ ఉన్నత పాఠశా లను బుధవారం ఆయన తనిఖీ చేశారు. మరు గుదొడ్లు, వంటగది, తరగతి గదులను పరిశీలిం చారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని హెచ్ ఎం లక్ష్మీనారాయణకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయుల అటెండెన్స్, మధ్యాహ్న భోజన రిజి ష్టర్‌ను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ, హెచ్ఎం ఉపాధ్యాయులు

ధర్మవరం అర్బన్: జాతీయస్థాయి వాలీబాల్ పోటీ లకు విద్యార్థులు చరణ్‌కుమార్, పుష్పాంజయ్ ఎంపికైనట్లు ఎంఈఓ రాజేశ్వరి, మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం పద్మజ తెలిపారు. స్థానిక కొత్తపేటలోని మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశా లలో బుధవారం విద్యార్థులను అభినందించారు. జాతీయస్థాయిలో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆదినారాయణ, భాస్కర్, పీఈటీ పద్మాబాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలను ప్రయోగశాలలుగా మార్చొద్దు

ఓడీచెరువు: పాఠశాలలను ప్రయోగశాలలుగా మార్చవద్దని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గౌస్ లాజమ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాఠశాలల పనివేళల మార్పుపై ప్రభుత్వం పునఃసమీక్షించాలని కోరారు. విద్యార్థుల అభ్యసన సంసి ద్ధత, ఏకాగ్రతతో ఎంత సమయం ఉండగలరు అనేది మానసికస్థితిపై ఆధార పడి ఉంటుందని, అందుకు అనుగుణంగా పాఠశాలల పని గంటలు నిర్ణయిం చాలని సూచించారు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న పనిగంటలు, విద్యా మానసిక వేత్తల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఐదు నుంచి 15 కిలోమీటర్ల దూరం నుంచి పాఠశాలలకు వచ్చే విద్యా ర్థులకు రవాణా సౌకర్యం, బాలికలకు భద్రతా సమస్యలు వస్తాయని పేర్కొ న్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి నరసింహులు, సోమశేఖర్ నాయక్, వెంకటచలమయ్య, నాగరాజు పాల్గొన్నారు.

ఇంటి పట్టాలు మంజూరు చేయండి

ఎన్పీకుంట: మండలంలో అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ నాయకులు తహసీల్దార్ నరేంద్రకుమార్‌కు బుధవారం విన తిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గంగులప్ప, గంగిరెడ్డి, ఆది లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సహకార వారోత్సవాలు



సొసైటీ జెండా ఎగురవేస్తున్న అధికారులు

పుట్టపర్తి అర్బన్: సహకార వారోత్సవాలు బుధ వారం ముగిశాయి. పెడపల్లి సహకార సంఘంలో జరిగిన కార్యక్రమంలో తొలుత సొసైటీ జెండా ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావే శంలో ఆడిటర్లు రవి, రమేష్‌బాబు సొసైటీ సీఈఓ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు సలహాలు, సూచనలు అందజేశారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి సొసైటీని బలో పేతం చేయాలన్నారు.

బాధ్యతలు స్వీకరణ



సీఐ నిరంజన్‌రెడ్డి

కదిరి అర్బన్: కదిరి రూరల్ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐగా నిరంజన్‌రెడ్డి బుధ వారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడ పని చేస్తున్న సీఐ మోహన్‌ను పుట్టపర్తి ఎస్పీ కార్యాలయం వీఆర్‌కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఎస్ఐగా రమ ణారెడ్డి కూడా బాధ్యతలు స్వీకరించారు.

టీకాలు చిన్నారులకు రక్ష



రిజిష్టర్ పరిశీలిస్తున్న పీహెచ్ఎన్ లక్ష్మీదేవి

తాడిమర్రి: వ్యాధి నిరోధక టీకాలు చిన్నారుల ఆరో గ్యానికి రక్ష అని పీహెచ్ఎన్ లక్ష్మీదేవి పేర్కొన్నారు. తాడిమర్రి ఆరోగ్య ఉపకేంద్రంలో ఆరోగ్య కార్యకర్త కోమలి బుధవారం నిర్వహించిన టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భం గా టీకాల పంపిణీ రిజిష్టర్, టీకాల నిల్వలు పరిశీలిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 0–5 ఏళ్లలోపు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయాలన్నారు. టీకాల చార్ట్ ప్రకారం రోటా, పెంటా, బీసీజీ, పీవీజీ, హెపటైటిస్ బీ తదితర టీకాలను చిన్నారులకు తప్ప కుండా వేయించాలని తల్లులకు సూచించారు. కార్య క్రమంలో ఆశాకార్యకర్తలు ధనమ్మ, లక్ష్మీనారాయ ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

104 వైద్య సేవలు



వైద్య సేవలు పొందుతున్న గ్రామస్తులు

ఓడీచెరువు: చింతమానిపల్లిలో బుధవారం 104 వైద్య సేవలు అందించినట్లు ఎంఎల్‌హెచ్‌పీ సుప్రియ తెలిపారు. వివిధ జబ్బులతో బాధపడు తున్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశామన్నారు. సీజనల్ వ్యాధులపై అవ గాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఆరోగ్యసిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

కళ్లను జాగ్రత్తగా చూసుకోండి



కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ నరసింహులు

ధర్మవరం అర్బన్: విద్యార్థులు కళ్లను జాగ్రత్తగా చూసుకోవాలని కంటి వైద్యాధికారి నరసిం హులు సూచించారు. పట్టణంలోని జీవనజ్యోతి పాఠశాలలో బుధవారం జాతీయ హ్రస్వ దృష్టి వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యార్థు లకు కంటి పరీక్షలు చేశారు. కంటి వైద్యాధికారి మాట్లాడుతూ కంటిచూపు సక్రమంగా ఉన్నపుడే చదువులో రాణిస్తారన్నారు. తల్లిదండ్రులు పిల్ల లకు అప్పుడప్పుడు కంటి పరీక్షలు చేయించి, వారి దృష్టిని పర్యవేక్షించాలని సూచించారు. టీవీ, సెల్‌ఫోన్లకు విద్యార్థులు దూరంగా ఉండా లన్నారు. తరగతి గదిలో బోర్డుపై రాసిన అక్ష రాలు కనపడని విద్యార్థులకు కూడా దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించాలని తెలిపారు. అనంతరం కంటి జాగ్రత్తలపై కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సుజాత, కరస్పాండెంట్ రెన్సి, పూర్వ విద్యార్థి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.